# అర్హులలకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, మంజూరు చెయ్యాలి.

-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.



బయ్యారం(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 1.అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, మంజూరు చెయ్యాలని అలాగే రైతులకు రుణమాఫీ తదితర డిమాండ్లపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బయ్యారం మండలం గంధం పెల్లి కొత్తపేటలో ఆదివారము మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ చేయని రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని, రైతు భరోసా వెంటనే చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు మెరుగుమళ్ళ శంకర్ చల్ల కృష్ణ,రాముడు ,నిరంజన్ సైదులు ,పెనుగొండ వెంకటేశ్వర్లు మాచర్ల వెంకన్న,దేవరకొండ కృష్ణ తోటకూరి రామకృష్ణ,దబ్బా శీను,దబ్బ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ అధికారుల నటన ఇంకెన్నాళ్లు.?

## బీజేపీ మండల అధ్యక్షులు కోయాల్కర్ నిరంజన్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) ఎక్సైజ్ శాఖ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించడంలో నటించే నటన ఇంకెన్నాళ్లు అని భారతీయ జనతా పార్టీ పలిమేల మండల అధ్యక్షుడు కోయాల్కర్ నిరంజన్ అధికారుల తీరుపై ఆరోపిస్తూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పలిమెల మండలంలో మారుమూల గ్రామల వైన్ షాప్ల నుండి మద్యం రాష్ట్రాలు దాటుతోంది అయినా అధికారులు పట్టింపు కరువైందని తెలిపారు మద్యం ఏరులయి పారుతుంటే, గ్రామాలలో బెల్ట్ షాపులు 10 కి పైగా ఉన్నా అధికారులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అని వైన్ షాప్ యాజమాన్యం వారే బహిరంగంగా మహారాష్ట్ర, చతిస్గడ్ వాళ్ళకి విచ్చలవిడిగా ఎమ్మార్పీ ధరకు 20 రూపాయలు ఎక్కువగా తీసుకొని లక్షల రూపాయల మద్యం విక్రాయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు నిద్రపోతున్నారా లేక నటిస్తున్నారా అని ఆరోపించారు అడవి ప్రాంతంలో కొంతమంది గుడుంబా పెట్టిన వారిని వెంటపడి, రెక్కి నిర్వహించి మరి వారిని చేదిస్తున్న ఎక్సైజ్ అధికారులకు గ్రామాలలో ప్రధాన రహదారుల మీద ఉన్న బెల్ట్ షాపులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు అస్సలు ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారా లేక వైన్స్ యాజమాన్యం తో సిండికేట్ అయి బెల్ట్ షాపులు పై చర్యలు అనే ప్రక్రియను పూర్తిగా మర్చిపోయారా అని ఆరోపించారు వైన్స్ షాపుల నుండి ఆటోలా ద్వారా, బైక్ ల ద్వారా ఎడ్ల బండ్ల ద్వారా నేరుగా విక్రాయిస్తున్నారు అని అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన రోజులు గడిచిన ఇప్పటి వరకు స్పందించకపోవడం దేనికి సంకేతం అని అన్నారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రాష్ట్రాలకు, బెల్ట్ షాపులుకు మద్యం పంపిస్తున్న వైన్స్ షాప్ పై చర్యలు తీసుకోవాలి అలాగే బెల్ట్ షాప్ ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల కలెక్టర్ కు ఎక్సైజ్ అధికారుల మీద ఫిర్యాదు చేస్తామని అన్నారు.?

# కుదురుపల్లి వాగులో క్షుద్ర పూజలు కలకలం.?



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామ సమీపంలోని వాగులో క్షుద్ర పూజల కలకలం రేపాయి ఆదివారం ఉదయం కుదురుపల్లి గ్రామానికి చెందిన యువకులు మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లగా వాగులో క్షుద్ర పూజలు చేసినట్లు మేకపోతును బలిచ్చి, కొబ్బరికాయలు, అన్నం బట్టలు ఉండడంతో గమనించిన యువకులు భయాందోళనలకు గురయ్యారు.క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లను చూసి స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు గ్రామంలో ఇటువంటి పూజలు నిర్వహించిన వ్యక్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని,

గ్రామస్తులు కోరుతున్నారు అర్ధరాత్రి పూజలు నిర్వహించడంతో ఎవరికి ఏం జరుగుతుందోనని గ్రామస్తులు భయపడుతు న్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది ఇదిలా ఉంటే ఇటీవల కాలంలో ఇదే ప్రాంతంలో క్షుద్ర పూజలు నిర్వహించినట్లు కొందరిని గుర్తించిన పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిసింది ఎది ఏమైనాప్పటికీ మారుతున్న కాలమాన పరిస్థితుల్లో సాంకేతిక పరంగా ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజలు మూఢనమ్మకాలను మాత్రం వీడడం లేదని కుదురుపల్లి వాగు లో క్షుద్ర పూజల ఆనవాళ్లు దర్శనం ఇవ్వడంతో అర్థమవుతుంది.?

# పట్టపగలే ట్రాక్టర్లలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా!



బయ్యారం(వుదయం ప్రతినిధి)డిసెంబర్ 1.బయ్యారం మండలంలో పట్టపగలే యథేచ్ఛగా బయ్యారం-సత్యనారాయణపురం సరిహద్దు గల అలిగేరు నుంచి ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది.సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇసుక అక్రమ వ్యాపారులు ఇసుకను డంప్ చేసుకొని ట్రిప్పు ఇసుక 3 వేల నుంచి 4 వేల వరకు మండలంలోని పలు గ్రామాలతో పాటు,గృహ సముదాయలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గుట్టు చప్పుడు కాకుండా నెంబరు ప్లేటు లేని వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు,రాత్రి అనే తేడా లేకుండా ఇసుక అక్రమంగా తోలుతున్నారు.ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలను నట్టేట ముంచినందుకే విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నారా.?

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో చేయూత పేరుతో వృద్ధులను మోసం చేసిందని ప్రజలను నట్టేట ముంచినందుకే అధికార పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నారా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లోబాగంగా ఆదివారం మహాదేవపూర్ మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించి,అనంతరం మహాదేవపూర్ లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చేయూత పేరుతో 4000 రూపాయలు నెలవారి ఫింఛను ఇస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. నాలుగు వేలు కాదు 2016 లు సక్రమంగా ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే వృద్ధులను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా 420హామీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్‌లో ప్రజలు తిరుగుబాటు చేయడం మూలంగానే ప్రభుత్వం తగ్గిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, ఆన్కారి ప్రకాష్, నాగుల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, సుంకే మధు, సల్మాన్ ఖాన్, అలీమ్ ఖాన్, ఇస్తాక్, ఓదేలు,మహిళా నాయకురాలు కేదారి గీత భాయ్,తోపాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంకితభావంతో సేవలు అందించిన రాజారమణయ్యకు ఉత్తమ సేవా అవార్డు




జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి)ధుల పట్ల అంకితభావంతో ప్రజలకు సేవలు అందించిన హెల్త్ అసిస్టెంట్ రాజారమణయ్యకు ఉత్తమ సేవా అవార్డు దక్కింది జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజా రమణయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో మలేరియా, లెప్రసి, ఫైలేరియా,ఎయిడ్స్ పై ప్రజల్లో అవేర్నెస్ కలిపించి అంకితభావంతో ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి డిసెంబర్ 1వతేదిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ అడప రాజారమణయ్య కు అడిషన్ కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మధుసూదన్ చేతులమీదగా ఉత్తమ సేవ అవార్డు ప్రశంస పత్రం స్వీకరించారు ప్రజలలో మమేకమై వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు రాజారమణయ్యకు ప్రజలు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# డిసెంబర్ 2 నుంచి నుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01( వుదయం ): కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తుంపు సర్వే డిసెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభంకానుందని డీఎం %డ% హెచ్ వో డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. డీఎంహెచ్ ఓ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్ (ఎయిడ్స్, లెప్రసి) డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తో కలిసి వైద్యాధికారుల మరియు సూపర్వైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ రెండవ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ( %ాజణజ%) సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని 17పీహెచ్‌సీ, 5 అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సర్వే కొనసాగుతుందన్నారు. ఈ సర్వేలో ఆరోగ్య కార్యకర్తలు (ఏ ఎన్ ఎం ) లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొని సర్వే పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 34 కేసులు యాక్టివ్ ఉన్నాయన్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చని తెలిపారు. సర్వే నిమిత్తం ఇండ్లకు వచ్చే బృందాలకు పూర్తి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కుష్టు రహిత జిల్లాను తయారు చేయడంలో సహకారం అందించాలని కోరారు. సమావేశంలో వైద్యాధికారులు సూపర్వైజర్లు మరియు హెల్త్ ఎడ్యుకేటర్లు కే భూమేశ్వర్, తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి డిసెంబర్ 1 (వుదయం ప్రతినిధి):మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన గద్దల ఎల్లయ్య ఇటీవల మరణించగా ఈరోజు వారికుటుంబసభ్యులను పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించి మనోధైర్యాన్ని అందించి 50కేజీ ల బియ్యాన్ని అందించిన వారు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనుకటి రవీందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు భూక్య బిక్షం నాయక్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వర్ధన్నపేట డిసెంబర్ 1 (వుదయం ప్రతినిధి):మండలం ,నల్లబెల్లి గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ నల్లబెల్లి గ్రామములో ఐకేపీ సెంటర్ కోసం ఎమ్మెల్యే నాగరాజు చొరవ తీసుకోని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పర్మిషన్ తీసుకోవడం వలన నేడు నల్లబెల్లి గ్రామములోఐకేపి సెంటర్ ప్రారంభించుకున్నందుకు గ్రామస్తులు,మహిళా సంఘాలు ఎమ్మెల్యే నాగరాజు కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్నరకం వారికి రూ 500 బోనస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, పది సంవత్సరాల లో లక్ష రుణ మాఫీ చేస్తే వడ్డీల కే సరిపోయాయి,ఇచ్చిన మాట ప్రకారం 18 వేల కోట్లు రేవంత్ రెడ్డి సర్కార్ రుణ మాఫీ చేయడం జరిగింది. పది సంవత్సరా లుగా గత ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇచ్చిన పాపాన పోలేదు ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసి సన్న ధాన్యానికి 500/- బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి వచ్చిన ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మాలతి రెడ్డి మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్ గ్రామ ప్రజలు మహిళా సంఘాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరుడు పోలీస్ కిష్టయ్యకు నివాళి..



రాయపర్తి డిసెంబర్ 1 ( వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పోలీసు కిష్టన్న ముదిరాజ్ అమరుడై నేటికీ 15 సంవత్సరాలు అయినా సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాయపర్తి మండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముద్ర బోయిన సుధాకర్ ముదిరాజ్ గుంటుక యాకయ్య ముదిరాజ్ ముద్ర బోయిన నరేష్ ముదిరాజ్ ముద్ర పోయిన ప్రశాంత్ ముదిరాజ్ బండారి దినేష్ ముదిరాజ్ బండారి శ్రీకాంత్ ముదిరాజ్ ముద్రబోయిన అఖిల్ ముదిరాజ్ సోడెపు రాజు ముదిరాజ్ కుక్కల సాయి ముదిరాజ్ భాష బోయిన శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర పంపు కాలువ మరమ్మతులు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 1 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం గ్రామంలో రిజర్వాయర్ చెరువు కింద రాళ్ల పొలం, బూరు పంపు పొలాలకు రైతుల అభ్యర్తన మేరకు జేసీబీ సహాయంతో సాగునీరు పోవడానికి 20,000 రూపాయలు ఖర్చుతో కాలువ పనులను రాష్ట్ర మాజీ మంత్రి ఎరవెల్లి దయాకర్ రావు ఆదేశాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రైతులు గాడిపెల్లి రాములు, గుడెల్లి వెంకన్న, ఐత కొమురయ్య, మైసయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో బహుమతి పొందిన విష్ణు ప్రియ



లక్షెట్టిపేట డిసెంబరు1:( వుదయం ప్రతినిధి ):- మంచిర్యాల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డు ప్రదర్శనలో భాగంగా ఆదివారం నిర్వహించిన జిల్లా సదస్సులో జెండా వెంకటాపూర్ గ్రామానికి చెందిన జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే.విష్ణు ప్రియ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ చేతుల మీదుగా మెమొంటం, ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు యశోద మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో, ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏ పని చేసినా కష్టపడి చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని అన్నారు.

# చిన్నపిల్లలు ఎరుపు రంగు కు త్వరగా ఆకర్షితులవుతారు..

## బ్రిలియంట్ కిండర్ గార్డెన్ స్కూల్ లో

డిసెంబర్:1/12/2024వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక బ్రిలియంట్ కిండర్ గార్డెన్ స్కూల్ ప్రాంగణంలో రెడ్ డే వేడుకలను విద్యార్థులు టీచర్లు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. విద్యార్థినీ విద్యార్థులు రెడ్ డ్రస్సులు ధరించి చూడముచ్చటగా కనిపించారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ చిన్నపిల్లలు ఎరుపు రంగు కు త్వరగా ఆకర్షితులవుతారు దాని ప్రత్యేకతను గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుంది అని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ గారు




తెలియజేశారు ఎరుపు రంగు అనేది పిల్లల్లో ఉత్సాహాన్ని శక్తిని సూచించి అందరి దృష్టిని కూడా త్వరగా మరలచే శక్తి ఎరుపు రంగుకు ఉంటుంది అన్నారు.విద్యార్థులు ఎరుపు రంగులో రెడ్ బెలూన్లను, పండ్లు జాములను ,టెడ్డీబియర్ ,రెడ్ ఫ్లవర్స్ మొదలైన అనేక ఆట వస్తువులల తో అలరించారు.రైమ్స్, డాన్సులతో ఎంతో ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి రెడ్ డే ని ఘనం గా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. బి ఎన్ ఆర్ హెడ్ మిస్సెస్ .స్వర్ణకుమారి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

మందమర్రి,డిసెంబర్ 01 (వుదయం విలేకరి): మందమర్రి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 2001-2002 లో పదోవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం అపూర్వంగా నిర్వహించారు. ఇన్ని ఏళ్ల తర్వాత ఉద్యోగాలు సంసార జీవితంలో బిజీగా ఉంటున్న వీరంతా ఒక్క చోటికి చేరి సందడి చేశారు. 80 మంది విద్యార్థులు ఆనాటి విద్యార్థులు ఒకే వేదిక మీద కలవడంతో కొందరు ఉద్వేగానికి లోనయ్యారు. నాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి వారిని గౌరవించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రుల ఆశీస్సుల మేరకు వారి వారి స్థాయిలలో జీవితంలో స్థిరపడడం జరిగిందని తెలిపారు. గురువులను, చిన్ననాటి స్నేహితులను ఒకే వేదిక మీద కలవడం మాకు చక్కటి ఉత్సాహంతో పాటు గర్వంగా ఉందని తెలిపారు. మా పూర్వ విద్యార్థుల తరఫున పాఠశాలకు తగిన సహాయక సహకారాలను తప్పక అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన చార్యులు రావుల సుధాకర్, మంచిర్యాల విభాగం అకాడమిక్ ఇన్చార్జి వుదారి సత్యనారాయణ, సరస్వతి విద్యా పీఠం మంచిర్యాల జిల్లా సహా కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, మంచిర్యాల విభాగ్ ఆడిటర్ తొగరి పెంటయ్య, ప్రస్తుత ప్రధాన చార్యులు కె శిరీష, సహచార్యులు ఎం సింహాచలం, ఎం కృష్ణమాచార్యులు, ఈశ్వరి మాతాజీ, వి వేణుమాధవ్, డి నాగరాజు, బి శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, పాఠశాల సహచర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం కమిటీ రద్దు.. త్వరలో నే ఎన్నికల నిర్వహణ.

కాగజ్ నగర్,డిసెంబర్1, (వుదయం ప్రతినిధి) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం రిజిస్టర్ నెంబర్ 99/1990 కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్టు పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల కనకయ్య పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ఆంజనేయులు ఆదివారం రోజున తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ ఎల్లగౌడ్ తోటలో గల పద్మశాలి సంఘ%శీ% భవనంలో పద్మశాలి సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు త్వరలో నూతన కార్యవర్గ ఎన్నికల ప్రకటన చేయనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలి కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పద్మశాలి కులస్తుల ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలను సందర్శించిన బీ ఆర్ ఎస్ శ్రేణులు





రామకృష్ణాపూర్/డిసెంబర్ 01(వుదయం ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ గురుకుల పాఠశాలను సందర్శించి, పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యను ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని గడిచిన 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటన జరిగాయని మండిపడ్డారు.పాలనను గాలికి వదిలేసి,నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన పెట్టుకుంటుందని ఆరోపించారు.విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడినటువంటి సరైన ఆహారం అందించేంతవరకు పోరాడుతామన్నారు.రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని ముఖ్యమంత్రి ఢిల్లీకి తిరిగె సమయం సరిపోతలేదని దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డికి విద్యార్థుల ప్రాణాలను కాపాడే అవగాహన లేకపోతే సీఎం పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్,అనిల్ రావు,పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,జిలకర మహేష్,గడ్డం విజయలక్ష్మి,అలుగుల శ్రీలత,పారుపల్లి తిరుపతి, కోఆప్షన్ సభ్యులు రజియా, నాయకులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ.

కాగజ్ నగర్,డిసెంబర్ 1,(వుదయం ప్రతినిధి): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగ కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని డి ఎం హెచ్ ఓ డా. సీతారాం అన్నారు. ఆదివారం రోజున ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరు హెచ్ ఐ వీ /ఎయిడ్స్ పైన అవగాహన కలిగి ఉండాలని అన్ని ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు అందుబాటులో ఉంటాయని ప్రజలు తమ ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డా. అజీమ్ పి ఓ ఆసుపత్రి సూపరింటిడెంట్ డా. చెన్నకేశవ రావు ,డా. శ్రీధర్ ,దిశ సీఎస్ ఓ రాజేష్ ,ఐసీటీసీ కౌన్సిలర్ హరీష్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్ సి హెచ్ ఓ మహాలక్ష్మి , ఆశ సిబ్బంది, చేతనా ఎన్ జి ఓ పీఎం సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల రక్షనే మన కర్తవ్యం గా పని చేయాలి బెల్లంపల్లి ఎసిపి రవికుమార్





మందమర్రి, డిసెంబర్ 01 (వుదయం విలేకరి): మందమర్రి లో ఇటీవల ట్రైనింగ్ పూర్తిచేసుకుని మందమర్రి సర్కిల్ కు కేటాయించబడిన 23 మంది పోలీస్ కానిస్టేబుళ్ళ కు ఆదివారం రోజు మందమర్రి సర్కిల్ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏసీపి నూతన కానిస్టేబుల్లను ఉద్దేశించి మాట్లాడారు.విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, విధుల నిర్వర్తించే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని, శాంతిభద్రతలు నిర్వహించడంలో తమదైన పాత్ర నిర్వహించాలని, ప్రజల రక్షణ మన కర్తవ్యం గా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ. ప్రవీణ్, రామకృష్ణాపూర్ ఎస్ఐ. రాజశేఖర్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణం లో అర్ధ రాత్రి ఆపరేషన్ చబుత్ర

మందమర్రి, డిసెంబర్ 1 (వుదయం విలేకరి): మందమర్రి పట్టణంలో శనివారం అర్ధరాత్రి ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యం లో మందమర్రి సర్కిల్ పరిధిలోనీ అయిదుగురు ఎస్సైలు, 25 మంది సిబ్బంది సహాయం తో మొత్తం 05 పెట్రోలింగ్ బృందాలుగా మందమర్రి పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 35 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 15 బైకులు, 1 కార్ స్వాధీనం చేసుకున్నారు. తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అర్ధరాత్రి అరుగుల మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారంగా బైకులపై తిరుగుతూ కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. యువకులు అర్ధరాత్రి రోడ్లపై అకారణంగా కనిపిస్తే చర్యలు తీసుకుంటామని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ. గొడవలు సృష్టిస్తు, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని సిఐ హెచ్చరించారు.



# ప్రజాపాలన దినోత్సవం విజయవంతంచేయాలని

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం



డిసెంబర్:1/12/2024వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో డిసెంబర్ 2 సోమవారం మధ్యాహ్నం 1 ఒంటిగంటకు పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవం విజయవంతం చేయాలని, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆదేశాల మేరకు.. ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, రేపు బయ్యారంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరవుతున్నారుఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, తోలేం అర్జున్, నవ్వాతి శ్రీనివాస్, సోషల్ మీడియా బోడ లక్ష్మణ్ రావ్ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేస్తున్న గునీగంటి కమలాకర్

## ప్రతి క్రీడాకారుడు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి.

## ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు/( వుదయం ప్రతినిధి)మహబూబాద్ సూపర్ లింగ్ సీజన్ 2 కి చిన్నగూడూరు మండలం నుంచి ఆటలాడుతున్న మండల యువకులకు లిడోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్లి టీషర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఒకే చోట కూర్చొని కంప్యూటర్ ఉద్యోగం చేసే వారు తప్పనిసరిగా ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం లేదా క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతం, మనోజ్, మురళి, రాకేష్, శ్రీకాంత్, యాసీన్, ప్రకాష్,సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

